సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
20 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# రాజధాని అమరావతికి మళ్లీ ప్రాణ ప్రతిష్ట చేశాం

- రూ.లక్ష కోట్లవుతాయని పదేపదే గత పాలకుల అబద్ధాలు.
- రాష్ట్రాభివృద్ధి కోసమే విజన్ 2047
- 420 లకు నా విజన్ అర్థంకాదు
- విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం
- కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటుతో అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అమరావతిలో రాజధాని పునఃనిర్మాణ పనులను ప్రారంభించిన సీఎం



## అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు

అమరావతి రాజధానిలో నిర్మాణ పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం పున:ప్రారంభించారు. రాయపూడి వద్ద జీ ప్లస్ 7 విధానంలో నిర్మించ తలపెట్టిన సీఆర్డీయే కార్యాలయం నిర్మాణం గత ప్రభుత్వంలో నిలిచిపోయింది. దాని నిర్మాణం పూర్తి చేసేందుకు పనులు పున:ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, సిఆర్డిఎ కమిషనర్ భాస్కర్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ కుమార్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ట చేశాం. వారసత్వంగా వచ్చిన భూములను భవిష్యత్ తరాల కోసం ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు, అమరావతి నిర్మాణం కోసం నేను ఒక్క పిలుపిస్తే 34,241 ఎకరాలను 29,881 మంది రైతులు ఇచ్చారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ ల్యాండ్ పూలింగ్ చేసిన ఘనత మనదే. రాష్ట్రం కోసం రైతులు భూములు ఇస్తే, గడిచిన ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టింది. రాణీరుద్రమ దేవిలా మహిళలు పోరాడారు. మీరు పడ్డ కష్టాలు చూశాను. నేను కూడా జోలెపట్టి మీ కోసం పోరాడాను.

..3లో

## లంచం అనే మాట నాకు వినపడకూడదు





- ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం
- అందరి నమ్మకాన్ని నిలబెట్టుకొందాం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో పలువురు చేరిక

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** 'లంచం అనే మాట వినపడకుండా, ఎవరి నోట పలకని విధంగా పాలనలో మార్పు తీసుకురావాలన్నదే నా ఆకాంక్ష. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అనేది రాష్ట్రానికి మూలం. కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల బాధ్యతలను తీసుకున్నాం. సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సమష్టిగా అన్ని శాఖలను ముందుకు తీసుకెళ్లేలా పని చేద్దాం. దీని కోసం జనసేన పార్టీ శ్రేణులు, నాయకులు ప్రణాళికతో ప్రభుత్వానికి తగిన సహకారం అందజేయాల'ని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. పాలనలో రాజీ లేకుండా, రూల్ బుక్ నిబంధనలకు అనుగుణంగా ఇటీవల బదిలీలు చేశామని చెప్పారు. అవినీతికి తావు లేకుండా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఇటీవల చేసిన బదిలీల్లో 20 ఏళ్లకు పైబడి ఒకే దగ్గర పాతుకుపోయిన వారికి స్థాన చలనం కలిగించామని తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పలువురు నాయకులు పవన్ కళ్యాణ్ సమక్షంలో శనివారం పార్టీలో

మిగతా 3లో..

## పోలీస్ కస్టడీకి మాజీ ఎంపి నందిగం సురేష్..



**తుళ్లూరు, మేజర్‌న్యూస్** వైసిపికి చెందిన మాజీ ఎంపి నందిగం సురేష్ ను పోలీస్ కస్టడీకి తరలించారు.మండలంలోని వెలగపూడి దళితవాడలో 2020 డిసెంబర్ 27 న జరిగిన రాళ్ళదాడిలో మెండెం మరియమ్మ అనే వృద్ధురాలు చనిపోయింది.ఆమె హత్య కేసులో సురేష్ నిందితులుగా ఉన్నారు.ఈ కేసులో రిమాండ్ ఖైదీగా గుంటూరు జైలులో ఉన్న సురేష్ ను కేసు విచారణ నిమిత్తం కస్టడీకి ఇవ్వాలని తుళ్లూరు పోలీసులు పిటిషన్ వేయగా మంగళగిరికోర్టు అనుమతించింది. దీంతో తుళ్లూరు పోలీసులు సురేష్‌ను శనివారం గుంటూరు జైలు నుంచి మధ్యాహ్నం గం 1.40 నిమిషాలకు పోలీసు స్టేషన్‌కు తరలించారు. సురేష్‌ను డిఎస్పీ మురళీకృష్ణ, సిఐలు వెంకటేశ్వర్లు, అంజయ్య బృందం విచారించనున్నారు. సురేష్ ను పోలీసులు రెండురోజుల పాటు విచారించిన

మిగతా 3లో..

## మునగాకుతో రక్తహీనత దూరం



**బుడంపాడు (గుంటూరు) మేజర్ న్యూస్:** నిత్యం మునగాకు వాడటం వల్ల రక్తహీనతకు దూరంగా ఉండవచ్చునని అంగన్వాడి సూపర్వైజర్ బి. జ్యోతి సూచించారు. బుడంపాడు మెయిన్ ఏరియా అంగన్వాడి కేంద్రంలో శనివారం మహిళలకు 'మునగాకు వాడకం వల్ల కలిగే లాభాలు' గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. మునగ ఆకును పొడిగా చేసుకుని ప్రతిరోజు అన్ని రకాల కూరల్లో కొంచెం వేస్తే శరీరానికి అనేక పోషకాలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు చిలకమ్మా, రమాదేవి, అంజలీదేవి, రాధిక, గర్భవతులు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రజకుల ఆత్మీయ సమ్మేళనం



**గుంటూరు మేజర్ న్యూస్:** పాత గుంటూరు శ్రీ గంగానమ్మ కమ్యూనిటీ హాల్లో గుంటూరు టౌన్ రజక జన సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఐదు పేటల్లోని రజకులు పాల్గొనడం జరిగింది. ప్రారంభ ఉపన్యాసం మెట్టపల్లి మహేంద్ర ప్రారంభించగా ఈ సమావేశం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రజకజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సంఘంలో జరుగుతున్న లోటు పాట్లు గురించి చర్చించండి జరిగింది. సంఘంలో ఐక్యత కోసం కృషి చేయాలని రజక యువత ముందుకు రావాలని. గత ప్రభుత్వంలో అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురి కావడం జరిగిందని మళ్ళీ ఐక్యత తెచ్చేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని. ఎర్ర చెఋవు కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా పోరాటం చెయ్యాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఈమని ఉమా మహేశ్వర రావు, మోతుకూరి ఆంజనేయులు, కటివరపు వీరాస్వామి, గుంటూరు గణేష్, పిడుగురాళ్ల సురేష్, తాటినాడ రాము, ఉదయగిరి కృష్ణ, వట్టికూటి సాంబయ్య, పెనుమాక రమాదేవి, లింగాల బిక్షం, గుంటూరు నరసింహ రావు, వీరవల్లి శ్రీనివాసరావు తదితరులు.

## క్రీస్తునగర్లో వర్షం నీరు నిలచి ప్రజలు అవస్థలు



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** చినుకు పడితే నీటి మడుగు ను తలపించే కాలనీ ఫిరంగిపురంలో శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా పడిన భారీ వర్షానికి ఫిరంగిపురంలోని క్రీస్తు నగర్ లో వర్షపు నీరు రోడ్డుపై నిలచి స్థానిక ప్రజలు ఇబ్బంది పడ్డారు. సిమెంట్ రోడ్డు కిందకి ఉండటంతో వర్షం పడిన సమయంలో నీరు పోయే మార్గం లేక నిలిచిపోతుందని స్థానికులు తెలిపారు. వర్షం నీరు బయటకు పోకుండా రోజులు తరబడి నిల్వ ఉంటుంది అని దీని ద్వారా అంటు వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉందని,విష సర్పాలు నివాసాల్లో కి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.నాయకులు, అధికారులు స్పందించి సిసి రోడ్డు, మురుగు కాలువలు నిర్మించాలని కోరుతున్నారు.

## గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు,పల్లెపండుగ వారోత్సవాల్లో:నాదెండ్ల



**తెనాలి రూరల్ న్యూస్:** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అని, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. "పల్లె పండుగ వారోత్సవాలలో" భాగం గా, శనివారం కొల్లిపర మండలంలోని తూములూరు, సిరిపురం గ్రామాల్లో, నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన, పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా, గ్రామాల్లో, మౌలిక సదుపాయాల ఏర్పాటు, ప్రజల సమస్యలు గురించి చర్చించుట, రైతులకు, సూచనలు, లాంటి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజలనుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పొన్నూరు రోటరీ క్లబ్ సేవలు అమోఘం... రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి




**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరు రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అమోఘం అని 3150 డిస్ట్రిక్ట్ రోటరీ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి కొని ఆడారు. పొన్నూరు రోటరీ క్లబ్ గవర్నర్ విజిట్ లో భాగంగా శనివారం పొన్నూరు రోటరీ క్లబ్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక టిట్కో గృహ సముదాయాల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు పొన్నూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా విద్య వైద్యం మౌలిక సదుపాయాలు కల్పనలో పలు సేవలు అందిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మసూచి పోలియో పారద్రోలటంలో రోటరీ క్లబ్ కృషి చేసిందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన ద్వారా విద్యా అభివృద్ధికి అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. పొన్నూరు రోటరీ క్లబ్ డిస్టిక్ లోనే సీనియర్ క్లబ్ అని ఆ క్లబ్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను ఆకర్షితులై క్లబ్ లో చేరిన సభ్యులకు ఆయన ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి రాకేష్ దేవ్, ఎన్. బాలకృష్ణ, సీనియర్ రోటరీ క్లబ్ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, ఎన్ మేఘనాథ్, కే రామకృష్ణ, రాధాకృష్ణ శివరామకృష్ణ, జి ఎం ఎస్ గుప్తా, రాజేందర్ చౌదరి, ఏం ఏం కుదుస్, శ్రీనివాస్, ప్రవీణ్ అమరేందర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వల్లూరి సేవలు చిరస్మరణ్యం: సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ వల్లూరి గంగాధరరావు 18 వ వర్ధంతి శనివారం నాడు మండల కేంద్రమైన పెదకాకానిలోని శంకర్ కంటి ఆసుపత్రి ఎదురుగా స్తూపం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ వల్లూరు గంగాధరరావు 1959, 1970 సంవత్సరాలలో రెండు పర్యాయాలు పెదకాకాని సర్పంచిగా గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, స్థానిక హేమలత నూలు మిల్లు వర్కర్ సీనియర్ అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ టెక్స్టైల్స్ మిల్లుల ప్రధాన కార్యదర్శిగా కార్మికుల కోసం విశేషంగా కృషి చేశారని, సిపిఐ గ్రామ నాయకుడి నుంచి జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎదిగారని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా, విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శిగా ఎంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని కావున ప్రతి కామ్రేడ్ ఆయన ఆశయాల అనుగుణంగా ముందు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ గంగాధర రావు గారు కుల వివక్షకు వ్యతిరేకంగా గ్రామంలోని రెండు గ్లాసుల విధానానికి వ్యతిరేకంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం విశేషంగా కృషి చేశారని మేమందరం ఈరోజున్న ఈ స్థాయిలో ఉన్నామంటే అలాంటి మహానుభావులు వేసిన మార్గంలో నడవటం వల్ల ఇది సాధ్యమైందని ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను కొనసాగించాలని పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా స్తూపం వద్ద సిపిఐ ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, రైతు సంఘం జిల్లా నాయకులు కొల్లి రంగారెడ్డి, గంగాధర్ రావు గారి కుమారుడు వల్లూరి నాగార్జున, సిపిఐ పొన్నూరు నియోజకవర్గం కార్యదర్శి పి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి డేవిడ్ రాజు, మహిళా మండలి నాయకురాలు రెంటాల కుమారి, శ్రీనివాసరావు, భాషిద్, దర్శి లింగారావు, బాబురావు మన్నవ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయములో కానుకల హుండీలు లెక్కింపు



**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శనివారము కానుకల హుండీలను దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిణిని ఎన్.యల్.టి. సౌమ్య, కార్యనిర్వహణాధి కారిణి శ్రీ ఆగస్తేశ్వరస్వామి వారి దేవస్థానము, పాతగుంటూరు వారి పర్యవేక్షణలో ఉదయం గం.9.00 నుండి ఆలయ ప్రాంగణములో ఉన్న కానుకల హుండీలను తెరచి ఆలయ కళ్యాణ మండపము నందు లెక్కింపు జరిగినదని ఆలయ ఉపకమీషనరు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. శనివారము ఉదయం 9.00 గంటలకు ప్రారంభమ్కైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 90రోజుల కానుకల హుండీల ద్వారా రూ40,49,823/- లు, అన్నప్రసాద హుండీ ద్వారా రూ.54,658/-లు, బంగారము 0.24.700 మి.గ్రా, వెండి 432 గ్రాములు, వివిధ దేశముల విదేశీ కరెన్సీ వచ్చినవని దేవస్థాన ఉపకమీషనరు తెలిపినారు. హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, సి.జి.జి. బ్యాంకు, పెదకాకాని శాఖకార్యనిర్వహణాధికారి బి.సువర్ణరాజు, బ్యాంకు సిబ్బంది, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు బందోబస్తు పర్యవేక్షించినారు.

## వివిఐటిలో "ఫెన్సింగ్ " క్రీడా పోటీలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** జె.ఎన్.టి.యూ కాకినాడ సెంట్రల్ జోన్ అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో భాగంగా ఫెన్సింగ్ (పోరాట క్రీడ) పోటీలను వివిఐటి కళాశాలలో నిర్వహించారు మూడు విభాగాలలో స్త్రీ, పురుషులకు నిర్వహించిన ఈ పోటీలలో 16 కళాశాలల నుండి 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జె.ఎన్.టి.యూ కే అంతర్ కళాశాలల టోర్నమెంట్ సెక్రటరీ డా?జి.పి రాజు ప్రారంభించారు. ఈ పోటీలలో ఎస్.ఆర్.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎమ్ . వెంకటేష్, కిట్స్ కళాశాలకు చెందిన పి. సృజన్ సిన్హా, మహిళలలో చలపతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కె. రత్నకుమారి ప్రతిభ కనబరిచి ప్రధమ విజేతలు గా నిలిచారు. మూడు విభాగాలలో ప్రధమ, ద్వితీయ, తృతియ విజేతలుగా నిలిచిన విద్యార్థులను వివిఐటి అకడమిక్ డీన్ డా. కె.గిరిబాబు, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ఎన్.అరుణ్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.సౌరయ్య, డా.ఎమ్ .గిరిధర్ అభినందించారు.

## పిల్లి మాణిక్యరావును అభినందించిన మైనార్టీ నాయకులు



**గుంటూరు సిటీ,మేజర్ న్యూస్:** లిడ్ క్యాప్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యరావుకి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ సెక్రెటరీ మొహమ్మద్ ఖలీలుద్దీన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ షేక్ బాషిద్ టిడిపి నాయకులు పార్తిబన్ తదితరులు కలిసి శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లి మాణిక్యరావుకి ముస్లిం సాంప్రదాయ టోపీ మరియు చౌకం ధరింపజేసి అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన పిల్లి మాణిక్యరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. లిట్ క్యాప్ చైర్మన్ గా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి పార్టీకి ప్రభుత్వానికి ఆయన పేరు తీసుకు వస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు మొదటి విడతలోనే నామినేటెడ్ పదవి పొందిన పిల్లి మాణిక్యరావు రానున్న కాలంలో కార్యకర్తలకు నాయకులకు అండగా ఉండి పార్టీ ప్రతిష్టలు ఇనుమడింపజేస్తారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుగ్గిరాల మండల గ్రామాల్లో ముగిసిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు




**దుగ్గిరాల, మేజర్ న్యూస్** దుగ్గిరాల మండల గ్రామాల్లో ఈనెల 14 నుంచి ప్రారంభమైన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. పల్లె పండుగలో భాగంగా మండలంలోని ఈ మని ,చింతలపూడి, దుగ్గిరాల గ్రామాల్లో కూటమి నాయకులు అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించారు .మూడు గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో డొంక రోడ్లు సిసి రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర వాణిజ్యభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, ఇన్చార్జి ఎంపిపి షేక్ . జబీన్, మండల పార్టీ అధ్యక్షురాలు కే సంనేని శ్రీ అనిత, మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, సర్పంచులు సిద్దిల శ్రీవాణి ఉజ్వల హరిణి, టి .రామకృష్ణ, బి. ఖుషి బాయ్ , ఎంపిటిసి సభ్యులు పసుపులేటి సాయి చైతన్య ,గ్యార నిర్మల, పార్టీ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, అంచే మారుతి వరప్రసాద్, వల్లూరు నరసింహారావు, రవి, చుండూరు ఉమామహేశ్వరరావు, కాబోతు దేవదాసు, ఈవో పి ఆర్ డి జవహర్లాల్ నెహ్రూ, పంచాయతీ డి ఈఈ జి వి విఎస్ గుప్త, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, డ్వాక్రా మహిళలు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లంచం అనే మాట నాకు వినపడకూడదు

(మొదటిపేజీ తరువాయి)

చేరారు. వారికి పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతి, ఆమె భర్త బి. రవి కిరణ్, అమలాపురానికి చెందిన కల్వకొలను తాతాజీ, గుంటూరుకు చెందిన చందు సాంబశివరావు, గుంటూరు నగరపాలక సంస్థ కార్పొరేటర్లు నిమ్మల వెంకట రమణ, సంకూరి శ్రీనివాసరావు, ఇర్రి ధనలక్ష్మి, అయిశెట్టి కనకదుర్గ... అలాగే జగ్గయ్యపేట మున్సిపాలిటి కౌన్సిలర్లు కొలగాని రాము, కాశీ అనురాధ, తుమ్మల ప్రభాకర్ రావు , కాటగాని శివ కుమారి, తన్నీరు నాగమణి , సాధుపాటి రాజా, పాకలపాటి సుందరమ్మ, షేక్ సిరాజున్ మోరే సరస్వతి, పండుల రోశయ్య, కోఆప్షన్ మెంబర్లు చైతన్య శర్మ, ఖాదర్ బాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆకుల బాజీ, వీరయ్య చౌదరి, పెడన నియోజకవర్గం నుంచి ఎంపీటీసీ జక్కా ధర్మారాయుడుతోపాటు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, నాయకులు పార్టీలో చేరారు.

**పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలి**

పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా నాయకులు బాధ్యతగా పని చేయాలని ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "సోదరి క్రాంతి ఎన్నికల సమయంలో వచ్చారు. అప్పుడు సభలో చెప్పాను... కుటుంబమంతా కలసి ఉండాలి, ఇప్పుడు వద్దు అన్నాను. అందరూ కలసి ఉండాలి అని కోరుకొనేవాడిని. సోదరి వేచి చూశారు. క్రాంతి గారు, ఆమె శ్రీవారు రవి కిరణ్ చేరారు.

ఇటీవల జరిగిన బదిలీల్లో కూటమి ఆయా శాఖల నిబంధనల ప్రకారం బదిలీలు చేశాం. అయితే కొన్ని చోట్ల అడిగిన ప్రాంతాలకు వారిని బదిలీ చేయలేకపోయాం. కూటమి ప్రభుత్వంలో జనసేన ఉంది. ప్రభుత్వంలో మనం భాగం. ప్రజలకు సంబంధించిన సమస్యలను నా దృష్టికి తీసుకొస్తే, వెంటనే వాటి పరిష్కారానికి పనిచేస్తాను. నాయకులు, పార్టీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న సమస్యలను తీర్చడంపై దృష్టి సారించాలి. జనసేన పార్టీని ఇంతమంది నాయకులు బలంగా నమ్మతున్నారంటే మనంపై ఉన్న నమ్మకం అని గుర్తుంచుకోవాలి. దాన్ని నిలబెట్టుకునేలా పని చేద్దాం.

అవినీతికి తావు లేకుండా, ప్రజలకు జవాబుదారీతనంతో ప్రభుత్వ పాలన ఉండాలి. అధికారుల సచ్ఛీలత, వారి పనితనం, నిజాయతీలను పరిగణనలోకి తీసుకొని తగిన బాధ్యతలను అప్పగిస్తాం. ఇటీవల జరిగిన బదిలీలు రాజకీయాలకు అతీతంగా ఎప్పుడులేని విధంగా పారదర్శకంగా జరిగాయని అధికారులు చెప్పడం ఆనందంగా ఉంది. డిప్యూటీ సీఎం కార్యాలయానికి ప్రజలకు సంబంధించిన ఏ సమస్య తీసుకొచ్చినా దాని పరిష్కారం కోసం నేను పనిచేయడానికి సిద్ధంగా ఉంటాను. ఇటీవల పల్లెపండుగ ప్రారంభ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తాగునీటి కలుషిత సమస్యను నా దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగాన్ని నీటి పరీక్షలకు పంపాం. మొదటి విడతలో నందివాడ మండలంలో రూ.91 లక్షలతో ఫిల్టర్ బెడ్లు, ఇతర పనులు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. ప్రజలకు అవసరం అయిన సమస్యలను తీరుస్తూ వారి మన్ననలు పొందేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ప్రతి ఒక్కరూ నిలబెట్టుకునే విధంగా పాలన సాగించాలి. ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సామినేని ఉదయభాను మొదటి నుంచి విలువలకు కట్టుబడి రాజకీయం చేశారు. అలాంటి వ్యక్తి పార్టీలోకి రావడం ఆనందం కలిగించింది. ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలపడుతుందని నమ్ముతున్నాను" అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పార్టీ ఉపాధ్యక్షులు బి. మహేందర్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు మండలి రాజేష్, పంచకర్ల సందీప్, వద్రాణం మార్కండేయబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశాం

**తుళ్లూరు, మేజర్ న్యూస్:** అమరావతి రైతులను గత ప్రభుత్వం అడుగడుగునా అణగదొక్కింది. న్యాయస్థానం నుంచి దేవస్థానం కార్యక్రమం చేపడితే అన్నం తిన్నివ్వలేదు. అడగడుగునా వేధించారు. ఈ పవిత్రమైన పుణ్యభూమిని శక్తి కాపాడింది. నాడు సాక్షాత్తు ప్రధాన మంత్రితో శంకుస్థాపన చేశాం. అన్ని దేవాలయాల నుంచి పవిత్ర జలాలు, మట్టి తెచ్చి ఇక్కడ శంకుస్థాపన చేసి పునీతం చేశాం. ఎంతమంది రాక్షసులు వచ్చినా అమరావతిని కాపాడిన చరిత్ర రైతులదే' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

**ఆర్థిక రాజధానిగా విశాఖ...కర్నూలులో హైకోర్ట్ బెంచ్**

రాష్ట్ర విభజన సమయంలో కనీసం మనకు రాజధాని కూడా లేదు. ఈ ఆఫీస్ ను సెక్రటేరియట్ గా భావించి పని చేశాం. కొత్తం రాష్ట్రం అనేక సమస్యలు ఉన్నాయి. 16 శాతం లోటు బడ్జెట్ తో పాలన ప్రారంభించాం. ఉద్యోగులను కూడా హైదరాబాద్ నుండి రెండేళ్లలోనే అమరావతికి తీసుకొచ్చాం. రాళ్లు రప్పలున్న హైదరాబాద్ ప్రాంతంలో సైబరాబాద్ నగరాన్ని నిర్మించాం. దేశంలోనే నెంబర్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం. ఎవరూ ఊహించని రోజుల్లోనే 8 లైన్ల ఔటర్ రింగ్ రోడ్ నిర్మించాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5 వేల ఎకరాలు ఇస్తామంటే విమర్శించారు. ఈనాటి కోసం కాదు భవిష్యత్ కోసమని ఆలోచించాం. ఇప్పుడు అమరావతిలో రూ.160 కోట్లతో జీ ప్లస్ 7 భవనం నిర్మిస్తున్నాం. 121వ రోజున ఈ భవనాన్ని ప్రారంబిస్తాం. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని రాష్ట్రంలో ప్రతిచోటా చెప్పా. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని చెప్పాను. అమరావతే రాజధాని అని విశాఖ, కర్నూలు వాసులతో ఒప్పించాను. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం. ఇటీవల మేం మళ్ళీ అధికారంలోకి వచ్చేసరికి అప్పులు తప్ప ఏమీ కనిపించలేదు. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలి. రైతులకు కౌలు పెండింగ్ నిధులు 170 కోట్లు ఇచ్చాం. రూ.225 కోట్లు త్వరలో ఇస్తాం. భూమిలేని వ్యవసాయ కూలీలకు పెన్షన్ అందిస్తున్నాం అని అన్నారు.

**లక్ష కోట్లు ఖర్చు అంటూ తప్పుడు ప్రచారం**

రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని , తమవద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్ లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు. భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం. ఉపాధికి కేంద్రం. పేద ప్రజలకు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి అమరావతి గని లాంటిది. అలాంటి అమరావతిని పట్టుకుని స్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. చెన్నై, హైదరాబాద్ నీళ్లొచ్చాయి. జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్ లోకి నీళ్ళు వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు. అమరావతికి ఎంతో పవిత్రత ఉంది. ఇది దేవతల రాజధాని. కొత్త రాజధానికి అమరావతి పేరు బాగుంటుందని ఆనాడు రామోజీరావు చెప్పారు. అమరావతికి విట్, ఎస్ ఆర్ ఎం, అమృత్ వర్సిటీలు వచ్చాయి. ఎక్స్ఎల్ఆర్ఐ యూనివర్సిటీ కూడా వస్తుంది. లా స్కూలు కూడా ఏర్పాటవుతుంది. దేశంలో టాప్-10 విద్యాసంస్థల బ్రాంచ్ లు ఇక్కడికి రావాలి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి మీదుగా బుల్లెట్ రైలు కావాలని కేంద్రాన్ని అడిగా. అమరావతికి రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. అనుకున్న సమయంలోగా పనులన్నీ పూర్తి చేయాలని కోరుతున్నా. అమరావతిలో నిర్మాణ పనులు జెడ్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్లలో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి. రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా. మరో రెండువారాల్లో పోలవరం పనులు పునఃప్రారంభం అవుతాయి. గత పాలకులు రోడ్లు కూడా తవ్వేశారు.' అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సుందర నగరంగా అమరావతి నిర్మాణం**

వంశధార, గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. 1631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది. నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు. అరాచకం శాశ్వతం కాదు. మనం చేసే మంచి పనులే శాశ్వతం. దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది. గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా అధికారులు, న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి చేస్తాం. 8,603 కి.మీ సీఆర్డీయే, 217 చ.కిమీ పరిధిలో రాజధాని ఉంటుంది. 16.9 చ.కి పరిధిలో కోర్ కేపిటల్ ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీ.తో ఓఆర్ఆర్ వస్తుంది. దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నాం. ఇందులో అమరావతిని ప్రారంభించాం.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి పై కేసు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుర్తుతెలియని మగ వ్యక్తి(55) మృతి చెందిన సంఘటనపై గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఈనెల 18వ తేదీ అర్ధరాత్రి అతన్ని ఎవరో తీసుకువచ్చి గుంటూరు జి జి హెచ్ ఎమర్జెన్సీ వార్డు ఓపి వద్ద స్ట్రక్చర్ బల్ల పై వదలి వెళ్లారు. డ్యూటీ డాక్టర్లు పరిశీలించి అతను మృతి చెంది నట్లు నిర్ధారించారు. ప్రస్తుతం మృతదేహాన్ని మార్చురీలో ఉంచినట్లు, మృతుని వివరాలు తెలిస్తే 8688831320 ఫోన్ నంబర్ కు సంప్రదించాలని సీఐ వీరయ్య కోరారు.

## పోలీస్ కస్టడీకి మాజీ ఎంపి నందిగం సురేష్..

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం సోమవారం మధ్యాహ్నంగుంటూరు జైలుకు తరలిస్తారు. సురేష్ పోలీస్ స్టేషన్ కు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, కొంతమంది వైసిపి నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చారు. సురేష్‌ను పలకరించిన అనంతరం కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులను పోలీసులు పోలీస్ స్టేషన్ నుంచి బయటికి పంపించి వేశారు.

## చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం పట్ల ముస్లిం మైనార్టీలో సర్వత్రా హర్షం

**గుంటూరు సిటి, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనారిటీల విద్యార్థులకు మేలు చేకూరే లాగా ఉర్దూ మాధ్యమ పాఠశాలలో ఉర్దూ భాష ఉపాధ్యాయులను వాలంటీర్ల్లగా తీసుకొని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకాన్ని ప్రవేశపెట్టడం పట్ల ముస్లిం మైనార్టీలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుందని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ అన్నారు శనివారం స్థానిక పుత్తూరు వారి తోటలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్పటికే మదర్సాల్లో పనిచేసే వాలంటీర్ల నియామకానికి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫారూఖ్ ఆమోదం తెలిపారని ఆయన చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా 185 మదర్సాలు ఉండగా ఒక్కో మదరసాలో ముగ్గురు చొప్పున 550 మంది విద్యా వాలంటీర్ల నియామకానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని చంద్రన్న మదర్సా నవీన విద్యా పథకం కోసం ఏడాదికి 13 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా వేశారని మహమ్మద్ ఖలీలుద్దీన్ తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి



**పెదకాకాని మేజర్ న్యూస్:** ఆచార్యా నాగార్జున విశ్వవిద్యాల యం ఇంఛార్జి ఉపకులపతి గంగాధర్ గారిని మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ శాలువా పుష్పగుచ్చంతో సత్కరించి మర్యాద పూర్వకంగా కలిశారు యూనివర్సిటీలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వీసిని కోరారు రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందుతున్న సంధర్భంలో ప్రైవేటు యూనివర్సిటీలకు ధీటుగా నాగార్జున విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందేందుకు వరల్డ్ క్లాస్ కోర్సులు అందుబాటులోకి తేవాలని వృత్తి విద్యా కోర్సుల్లో మార్పులు తేవాలని తెలిపారు ఉపకులపతి ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని విశ్వవిద్యాలయం అభివృద్ధికి మరియు విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని బ్యాక్ లాగ్ మరియు ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు.

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో స్కిల్ సెన్సస్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం ద్వారా రాష్ట్రంలోని స్కిల్ ల్యాండ్ స్కేప్ మెరుగుపరచడానికి విద్య, ఉపాధ్యోగ అవకాశాల మధ్య గల అంతరాన్ని పూరించడానికి సమగ్ర స్కిల్ సెన్సస్ నిర్వహిస్తోందని ఏపీ స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఆఫీసర్ షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు. నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్యకే గంగాధరరావు ఆదేశాల మేరకు శనివారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని కామర్స్ అండ్ మేనేజ్మెంట్, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులకు పలు అంశాల పై అవగాహన కల్పించి నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న "నైపుణ్యం" అనువర్తనం ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. నైపుణ్యం యాప్లో రెండు ఎంపికలు ఉన్నాయని 1.ఎన్యూమరేట్, 2. సిటిజెన్ విద్యార్థులు "సిటిజెన్" ఆప్షన్ ద్వారా మాత్రమే వారి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రజాభిజ్ఞానం, నైపుణ్యాలు, విద్య, ఆశయాలు, పని అనుభవాలపై ముఖ్యమైన సమాచారం సేకరించబడుతుందని పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. పట్టణాన్ని స్వచ్ఛ నరసరావుపేట పట్టణంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలన్నారు. నిరంతరాయంగా పారిశుద్ధ్య పనులు జరుగుతూ ఉండాలని మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బందికి సుంచించారు. అయన వెంట ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు వున్నారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే ఫిర్యాదులకు తక్షణ స్పందన







**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని కంభంపాడు నుండి పరస వెళ్ళే అర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని డయల్ యువర్ ఎమ్మెల్యే కాల్ సెంటర్ కు స్థానికులు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదుల పై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వెంటనే స్పందించారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఏఈ సురేష్ అర్ రోడ్డుకు తాత్కాలిక మరమత్తులు చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్యే స్పందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## కార్యకర్తల కష్టం ఎన్నటికీ మరువను : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



**రెంటచింతల మేజర్ న్యూస్ :** తన గెలుపు కోసం పాటుపడిన కూటమి కార్యకర్తల కృషిని తాను ఎప్పటికీ మరచిపోనని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం పల్లె పండుగ కార్యక్రమానికి రెంటచింతల విచ్చేసిన ఆయనకు కూటమి నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అప్పట్లో టీడీపీ సీనియర్ నేత దండే శివయ్య ఎమ్మెల్యే గెలుపును కాంక్షిస్తూ ఆంజనేయ స్వామి విగ్రహానికి 111 టెంకాయలు కొట్టిస్తానని మొక్కుబడి చేయగా అందుకు అనుగుణంగా నేడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చే మాన్యంలోని ఆంజనేయస్వామి ఆలయంలో టెంకాయ కొట్టించి మొక్కు చెల్లించారు. తనపై చూపిన అభిమానానికి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆనంద భరితుడై వీరాభిమాని శివయ్యను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని చెప్పారు. తనపై చూపుతున్న అభిమానానికి సర్వదా కృతజ్ఞుడనని పేర్కొన్నారు.

## నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డవారిపై క్రిమినల్ కేసులు

**నగదు రికవరీ చేసి మున్సిపాలిటీకి జమచేస్తాం.. మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు**



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట: గతంలో మున్సిపల్ కార్యాలయంలో అవినీతికి పాల్పడి, మున్సిపల్ నిధులను కాజేసిన ఇరువురు ఉద్యోగులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ పి శ్రీహరిబాబు చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో షరాఫ్‌గా పనిచేసిన ప్రవీణ్ అనే వ్యక్తి రూ. 13,87,185 నగదును మున్సిపాలిటీకి జమచేయకుండా అవినీతికి పాల్పడ్డారని అతన్ని సస్పండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసు పెట్టినట్లు వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసిన గంగా భవాని అనే ఉద్యోగి చిలకలూరిపేటలో మున్సిపల్ దుకాణాల ద్వారా వచ్చిన అద్దె రూ. 34,68 లక్షలను మున్సిపాలిటీకి జమచేయలేదని, ఆమెను ఉద్యోగం నుంచి తొలగించి ఆమె వద్ద నుంచి 12,94 వేలను రికవరీ చేసినట్లు మిగిలిన సొమ్మును రికవరీ చేయటానికి ప్రయత్నిస్తామన్నారు. ఆమెపై కూడా క్రిమినల్ కేసు పెట్టినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీలో అవినీతి పాల్పడిన మున్సిపల్ నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారి వద్ద నుంచి నగదును రికవరీ చేయించి మున్సిపాలిటీకి జమ చేస్తామని తెలిపారు.

# ఆకట్టుకుంటున్న నారా చంద్రబాబు నాటకోత్సవాలు






**నరసరావుపేట :మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రేరణతో స్వర్గీయ నందమూరి తారక రాముని దివ్య ఆశీస్సులతో కనుమరుగవుతున్న కళలకు జీవం పోసేందుకు రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి, అభినయ థియేటర్ ట్రస్ట్, ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్, యశోద ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు విజ్ఞాన మందిరంలో రెండవ రోజు నాటకోత్సవాలు ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా పూర్ణోదయ ఆర్ట్స్ చీరాలా వారి "నేనేం చేసుకుంటాను", శ్రీ సాయి కార్తీక్ క్రియేషన్స్, కాకినాడ వారి "ఎడారిలో చినుకులు" నాటకాలను ప్రదర్శించారు. చూపారులను నాటికలు ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా డాక్టర్ నాగకిషోర్ ఒమేగా హాస్పిటల్, జొన్నలగడ్డ శ్రీనివాస్ ఆడిటర్, డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు రాధికా రాయుడు నర్సింగ్ హోమ్, డాక్టర్ జొన్నలగడ్డ శిరీష, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దె లక్ష్మి (కనుమూరి రాజ్యలక్ష్మి), ఆలోకం పెద్దబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. అభినయ శ్రీనివాస్ గద్దె క్రోసూరి సుబ్బారావు ఈ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే జూలకంటి



**రెంటచింతల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రెంటచింతల, పాల్వాయి గేట్ గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు నడుమ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెంటచింతలలో రూ. 50 లక్షల వ్యయంతో 8వ వార్డు, సుబ్బన్న తోట, బస్టాండ్ సమీపంలోని రెండు దేవాలయాల నడుమ రహదారులకు, పాల్వాయి గేట్ లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తోం దన్నారు. గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పనులను అనుసంధానం చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. వేల లక్షల కోట్ల అప్పు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అయితే ప్రతి గ్రామాభివృద్ధికి నిధులు విడుదల చేసిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. గత ప్రభుత్వ నిరంకుశ పాలనలో నిధులన్నీ పక్కదారి పట్టాయన్నారు. పల్లెలు అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్ళించారన్నారు. దీంతో వ్యవస్థలు, పంచాయితీలు నిర్వీర్యమయ్యా యన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందన్నారు. సీసీ రోడ్లతో నియోజక వర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత వైకాపా పాలనలో గ్రామాభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, సుమంత్ రెడ్డి, ఏచూరి వెంకట సైదయ్య, నాళం బాబు, ఆకుల నరసింహారావు, సీనియర్ నేత దండే శివయ్య తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## రోడ్లపై ప్రవేశిస్తున్న డ్రెయినేజి.. చోద్యం చూస్తున్న అధికారులు



**రెంటచింతల మేజర్ న్యూస్ :** రెంటచింతల మండలం తుమ్మ కోట గ్రామంలో సైడ్ కాలవలో కూడిక పేరుకుపోవడం వలన కాలువల ద్వారా నీరు మొత్తం రోడ్లపైకి వచ్చి రోడ్లన్నీ మురికి కూపాలుగా మారుతున్నాయి, ముఖ్యంగా ఎస్సీ కాలనీ చర్చి ఎదురుగా ఉన్న జమ్మలమడక మీదుగా మాచర్ల వెళ్ళు రోడ్డులో సైడ్ కాలువ పొంగి మురికి నీరు రోడ్డుపైకి రావడంతోటి ప్రతిరోజు ఈ రోడ్డు ద్వారా పదుల సంఖ్యలో వాహనాలు మరియు పొలాలకు వెళ్ళు రైతులు ఈ మార్గం ద్వారా మురికి నీటిని దాటుకుంటూ వెళ్లాల్సి వస్తుంది, అంతేకాకుండా గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతుండటంతో రోడ్లన్నీ నీటితో జలమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులుగా మారాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సైడ్ కాలవలు శుభ్రం చేయాలని తుమ్మకోట గ్రామస్తులు కోరుతున్నారు.

# సత్తెనపల్లిలో ఆర్‌వోబి నిర్మాణం

- కొండమోడూ - పేరేచర్ల హైవే రోడ్డుకు రూ. 880 కోట్ల మంజూరు.
- పల్లె పండుగలో పాల్గొన్న ఎంపీ కృష్ణ దేవరాయలు
- రూ.70 లక్షల విలువైన పనులు ప్రారంభం





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్ళుగా జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్నకొండమోడు - పేరేచర్ల నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని, కొండమోడు రోడ్డు విస్తరణ కు రూ 880 కోట్లు మంజూరు అయ్యాయని నరసరావుపేట ఎంపీ కృష్ణ దేవరాయలు అన్నారు. శనివారం సత్తెనపల్లి మండలం వెన్నాదేవి, కంకణాలపల్లి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ సత్తెనపల్లి -అచ్చంపేట రోడ్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.70 కోట్లుతో పనులు చేసేందుకు చర్యలు చేపడుతున్నా మన్నారు. రాష్టం అప్పుల్లో ఉన్నా ప్రాధాన్యత క్రమంలో సీఎం చంద్రబాబు అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు ఈసందర్బంగాఅంగన్వాడీ కేంద్రం ప్రారంభించారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండలం లోని కంకణలపల్లి, వెన్నదేవి, భృగుభండ, కందులవారి పాలెం, రెంటపాళ్ళ, పాకాలపాడు గ్రామాల్లో రూ.77 లక్షలతో సీసీ రోడ్స్, సీసీ డ్రెయిన్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమం లో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక






**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ21 మరియు ది మూమెంట్ ఇండియా ముంబై వారి సహాయ సహకారాలతో గ్రామ జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో దేశ స్థాయిలో వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక జరుగుతుంది. అందులో భాగంగా శనివారం స్థానిక యన్జీవో హాండ్స్ ఆఫ్ కంపెయేషన్ సంస్థ ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక లింగంగుంట్లలోని శంకర భారతి పురం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మానవ అక్రమ రవాణాపై నిశ్శబ్ద ర్యాలీ నిర్వహించారు. ఎ21 నిక్ కెయిన్ ది మూమెంట్ ఇండియా - సామ్ కోషి, ఎస్తర్ అన్నా కోషి, గ్వినేత్ ఫెలీషియా పోల్డాస్లకు అసంస్థ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ ధన్యవాదాలు తెలియజేశారు. అక్టోబర్ 19వ తేదీన స్వేచ్ఛ కోసం నడకనే బహుత్తర సైలెంట్ వాక్కును నిర్వహిస్తున్నామని ఆనంద్ బెంజిమెన్ పేర్కొన్నారు. ఈ బహుత్తర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్పోక్ పర్సన్ కనుమూరి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడకన్నారు. న్యాయం మరియు మానవ గౌరవం కోసం నడిచే నడకని తెలిపారు. ఆశా మరియు పునరుద్ధరణ కోసం నడిచే నడకన్నారు. ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాంమని చెప్పారు. మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తుదన్నారు. స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని మాకు తెలుసన్నారు. ప్రతి ఒక్క అడుగులో అనేకమందిని చేరుకోవడం మేము చూస్తామన్నారు. ప్రతి ఒక్క అడుగులో అనేకమంది బాధితులు రక్షింపబడటం మేము చూస్తామని తెలిపారు. ప్రతి ఒక్క అడుగులో మేము మరిన్ని ప్రాణాలు పునరుద్ధరించడానికి చూస్తామన్నారు. బానిసత్వం ఇప్పటికీ ఉంది కానీ మేము దాన్ని ప్రతి చోటా రద్దు చేస్తామన్నారు. ప్రస్తుతం 21 శతాబ్దంలో కూడా బానిసత్వం ఇంకా ఉందని చెప్పారు. కానీ వ్యక్తులు వస్తువులుగా కొనబడుతున్నారు. మరియు విక్రయించ బడుతున్నారన్నారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2024 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ప్రజల అవయవాల దోపిడి లైంగిక శ్రమ బలవంతపు వివాహాలు మరియు గృహ ధాన్యంతో సహా వివిధ రకాల ఆధునిక బానిసత్వంలో చిక్కుకొని ఉన్నారన్నారు. అంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒక్కరు బానిసలుగా ఉన్నారని తెలిపారు. బాలికలు ప్రధానంగా లైంగిక దోపిడీకి మహిళలు బాలికలు చిన్నారులే బలే అవుతున్నారని చెప్పారు. అబ్బాయిలు బలవంతపు శ్రమ కొరకు వాడబడుతున్నారన్నారు. మానవ క్రమ రవాణా లేని సమాజాన్ని మనం అందరూ చూడాలని పిలుపునిచ్చారు. అందరికీ అవగాహన కల్పిస్తూ అలా జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు. ఉమెన్ ట్రాఫి కింగ్ కు గురైన వారు హెల్ప్ లైన్ నెంబర్లను తెలియజేస్తూ 1098..181 ప్రజలు అప్రమత్తంగా ఉండి తనను తాను రక్షించుకోవాలని సుంచించారు. ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఈ నిశ్శబ్ద నడక ద్వారా మీకు తెలియజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ సీఐ రామ కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, మరియు స్కూల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ ద్వార పల్లెలకు పూర్వ వైభవం : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తూ పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల మండలంలోని వడ్లమూడివారిపాలెం, విప్పరపల్లి, ముత్తనపల్లి, ఇంద్రగిరి, రైతునగర్ గ్రామాల్లో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు పల్లెలన్నీ అంధకారంలో మగ్గాయన్నారు. స్థానిక సంస్థలను వైసీపీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని ఆరోంపించారు. వైసీపీ నిరంకుశ పాలనలో నిధులన్నీ పక్కదారి పట్టాయన్నారు. పల్లెల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులను దారిమళ్లించి దుర్వినియోగం తెలిపారు.



ఈ కారణంగా పల్లెలలో కనీస సౌకర్యాల అమలుకు నోచుకోలేదని చెప్పారు. పంచాయతీలలో సర్పంచులతో పాటు పాలకవర్గం ఉత్సవ విగ్రహాలుగా మారారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మౌలిక వసతులు కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైన్లు, తాగునీటికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామాల సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రచిస్తూ దశలవారీగా గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అన్నదాతలకు సాగునీటి ఇబ్బందులు లేకుండా పంట కాలువల ఆధునీకరణ, వరద కాలువల మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలతో మట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టడంతోపాటు పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల తహసీల్దార్ తో పాటు వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పులుకూరి జగ్గయ్య, కుంపటి రవి, గాడిపార్తి సురేష్, పల్లెల నాగిరెడ్డి, శాఖమూరి రామూర్తి, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, చిరుమామిళ్ల బ్రహ్మయ్య, పెద్ద వెంకటేశ్వర్లు, ఆడుసుమల్లి అప్పారావు, జల్లపల్లి శేషమ్మ, బోయపాటి వాసు, శివరామయ్య, అనంతరమ్మయ్య, మండలం కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు మహిళలే సారథులు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి కలలు గంటున్న పేదరికం లేని ఆంధ్రప్రదేశ్‌ను సాధించుకోవడంలో మహిళలే తొలిమెట్టు, వాళ్లే మార్పు సారథులు అన్నార ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అందుకే మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం అనేక



చర్యలు చేపడుతోందన్నారాయన. పీ-4 మోడల్ ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. చిలకలూరిపేట ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లో మెప్మా బజార్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. అనంతరం మెప్మా బజార్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి మహిళలతో మాట్లాడారు. ఈ బజార్‌లో స్టాళ్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి వీరికి రుణాలు అందజేస్తున్నారు. అల్పాహారం, కిరణా, డెయిరీ ఉత్పత్తులు, కూరగాయలు, వివిధ రకాల ఆహార పదార్థాలు, పచ్చళ్లు, దుస్తులు, రెడీమేడ్ ఆభరణాలు, చేతివృత్తులకు సంబంధించిన పరికరాలు తదితరాలు ఇక్కడ అమ్ముకోవచ్చు. ఈ సందర్భంగా మాట్లాడిన స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడమే కాక వారు ఆర్థికంగా ముందడుగు వేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అందుకోసమే స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ. 3లక్షల నుంచి

**చిలకలూరిపేట ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లో మెప్మా బజార్ ప్రారంభం**

రూ.10 లక్షల వరకు పెంచుతామని కూటమి ఉమ్మడి మానిఫెస్టోలోనే హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశా రు. అందులో భాగంగానే ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మెప్మా బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ బజార్లను పెద్దఎత్తున ఏర్పాటు చేయించామన్నారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు ఒకే పేరు, ఒకే లోగోతో బ్రాండింగ్ తీసుకొచ్చి మార్కెటింగ్ చేసేలా చూడాలన్నది ఈ బజార్ల లక్ష్యం అన్నారు. కానీ వైకాపా వచ్చాక అన్నింటినీ మూసివేయించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ పునరుద్ధరిస్తున్నామన్నారు. ఈ మెప్మా బజార్లతో మహిళలు ఆర్థికంగా బలోపేతమవుతారని తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## నేడే కాపు సంఘం ప్రమాణ స్వీకారం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జామిందార్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉదయం నరసరావుపేట నియోజకవర్గ శ్రీ కృష్ణదేవరాయ కావు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుందని గుప్తా శ్రీకాంత్ శనివారం తెలిపారు. అధ్యక్షునిగా పోతుల శంకర్, ప్రధానకార్యదర్శిగా మంచాల వెంకట తిరుపతిరావు, కోశాధికారిగా యతిరాజు రామమోహనరావులను ఏకగ్రీవంగా ఎనుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, మరియు కాపు సంఘ ప్రముఖులు హాజరవుతున్నారు. కావున నియోజకవర్గంలోని కాపు సోదర సోదరీమణులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## పురుషోత్తపట్నంలో పర్యటించిన తోటరాజ రమేష్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పురుషోత్తమ పట్నం 31 వ వార్డు లో శనివారం పర్యటించిన జనసేన పార్టీ సమన్వయకర్త తోటరాజ రమేష్, కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హరిబాబు. డి ఈ రహీం. పట్టణంలోని 31 వ వార్డు నందు పలు సమస్యలను కమిషనర్ హరి బాబు దృష్టికి వార్డు ప్రజలు తీసుకురాగా శనివారం ఉదయం పురుషోత్తమ పట్టణం 31 వార్డు నందు జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ తో కలిసి వార్డులో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు అనేక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. త్వరగ తిన సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ వార్డు ప్రజలకు తెలియజేశారు.

## నాపై ఆరోపణలు అవాస్తవం

**- టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మద్యం టెండర్ల వ్యవహారంలో లిక్కర్ వ్యాపారుల నుంచి డబ్బులు తీసుకున్నాననే ఆరోపణలు అవాస్తవమని తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అన్నారు. ఈ మేరకు నరసరావుపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొల్లి బ్రహ్మయ్య మాట్లాడారు.

**బ్రహ్మయ్యపైన వచ్చిన ఆరోపణ..**

నరసరావుపేటలో నిర్వహించిన మద్యం టెండర్లలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తో చెప్పి వైన్స్ షాపులు ఇప్పిస్తానని ఒక్కొక్క లిక్కర్ వ్యాపారి నుంచి రూ. 7 లక్షలు చొప్పున దాదాపు రూ.1.5 కోట్ల తీసుకున్నారననే ఆరోపణ. వాళ్లకు లాటరీలో షాపులు ఇప్పించలేకపోయారని, లాటరీ లో షాపు రాని వారికి తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వటం లేదని ప్రధాన ఆరోపణ. దీనిపై గత రెండు రోజులుగా సోషల్ మీడియాతో పాటు యూట్యూబ్ ఛానల్ లలో, వివిధ పత్రికల్లో కథనాలు వచ్చాయి. దీనిపైన తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల అధినేత కొల్లి బ్రహ్మయ్య శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తనపైన వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో పార్టీని అడ్డం పెట్టుకుని ఒక రూపాయి సంపాదించలేదన్నారు. తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఖండిచారు. తాను ఎవరి వద్ద నుంచి డబ్బులు తీసుకోలేదన్నారు. తీసుకున్నట్టు నిరూపిస్తే చట్టం విధించే ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నానని చెప్పారు. నరసరావుపేటలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు వ్యతిరేకంగా సొంత పార్టీలోనే కొంత క్యాడర్ పనిచేస్తుందని చెప్పారు. వాళ్లలో కొందరు లిక్కర్ వ్యాపారంలో ఉన్నారని తెలిపారు. వాళ్లు నరసరావుపేటలో బార్ అండ్ రెస్టారెంట్లు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో ప్రవేశపెట్టిన నూతన మద్యం విధానంలో ప్రభుత్వ షాపులు రద్దుచేసి ప్రైవేటు షాపుల ఏర్పాటుకు లాటరీలు నిర్వహించగా నరసరావుపేటలోని ఆ వ్యాపారులు, సత్తనపల్లి, చిలకలూరిపేట వ్యాపారులతో కలిసి సిండికేట్గా ఏర్పడి మద్యం టెండర్లు వేశారన్నారు. వీళ్ళకి నరసరావుపేట టౌన్ లో ఐదు షాపులు, నరసరావుపేట రూరల్లో ఒక షాపు, చిలకలూరిపేటకి ఒక షాపు, సత్తనపల్లి రూరల్లో ఒక షాపు లాటరీ ద్వారా వచ్చాయన్నారు. నరసరావుపేట టౌను రూరల్ కు కలిపి 17 షాపులకు గాను ఆరు షాపులు ఆ సిండికేట్ కి పోగా మిగిలిన 11మద్యం షాపులు దక్కించుకున్న వ్యాపారులను కూడా బెదిరింపులకు పాల్పడ్డారని చెప్పరు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అది తప్పు అని చెప్పిన లెక్కచేయకుండా బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. అందువల్లనే ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుతో పాటు తన పైన అవినీతి ఆరోపణలు సృష్టించారని వివరణ ఇచ్చారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టా కిరణ్ కుమార్ తో పాటు మరికొందరు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన దైవ సేవకుల సదస్సు



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు దైవ సేవకుల సదస్సు శనివారం పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో ఉన్న లాయల్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ చర్చిలో దేవుని నామ మహి మార్థమై ఘనంగా జరిగింది. పాస్టర్ వై ఎలీషా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హైదరాబాద్ నుండి విచ్చేసిన పాస్టర్ ప్రకాష్ మాట్లాడుతూ సేవకులు ఈ విధంగా ఐకమత్యంగా కొనసాగడం గొప్ప విషయమని అన్నారు. ప్రెసిడెంట్ పాస్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ సహోదరులు ఐక్యత కలిగి ఉండడం ఎంతో మేలు,ఎంతో మనోహరమని అన్నారు.ప్రస్తుతం ప్రపంచలో జరుగుతున్న యుద్ధం అణచి వేయాలని దేవున్ని ప్రార్థించాలన్నారు. సెక్రటరీ మోహన్ బాబు మాట్లాడుతూ, ప్రతి సేవకుడు క్రీస్తు సువార్త సారధియై ఆయన ప్రేమ సామ్రాజ్యం అనేకులకు పరిచయం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సేవకులు అందరూ కలిసి దేశము కొరకు, రాష్ట్రంకోసం, స్థానిక పరిచర్యల కోసం అందరూ ఐక్యంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు దైవ సేవకుల సహవాసం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ఇన్నర్‌వీల్ క్లబ్ చేయూత




**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** విద్యతోనే ప్రగతిసాధ్యమని, ఈ దిశగా ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందిస్తున్నదని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపనేట అధ్యక్షురాలు గట్టు సరోజిని చెప్పారు. శనివారం చిలకలూరిపేట మండలం పోతవరం లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో చదువుకొన్న బిట్రా భవాని అను విద్యార్థిని నూజివీడు ట్రిపుల్ఐటీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా రొటేరియన్ కారుమంచి శివరావు ఆర్థిక సహాయంతో రూ.11 వేలను ఆ విద్యార్థిని తల్లి బిట్రా లక్ష్మిక అందించారు. పాఠశాల ఫ్లోరింగ్ మరమత్తులకు రూ. 5వేలు స్కూలు ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ మొత్తం రూ. 16వేలను రోటరియన్ కారుమంచి శివరావు అందించిన ఆర్ధిక సహాయం తో చేసినట్లు గట్టు సరోజిని తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ నార్నే జయలక్ష్మి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ ఇందిర, దార్ల బుచ్చిబాబు ,స్కూలు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాస్పటల్ సిబ్బంది పనితీరుపై డిసిహెచ్ఎస్ఎంఏ ఆగ్రహం



**ఈపూరు మేజర్ న్యూస్ :** రోగులకు మానవత్వంతో వైద్య సేవలు అందించాలని ఆసుపత్రులలో రాజకీయాలు చేయకూడదని గుంటూరు జిల్లా డి సి హెచ్ ఎస్ ఎంఏ మజీద బేగం అన్నారు.మండల కేంద్రమైన ఈపూరు సామాజిక కేంద్ర సూపర్డెంట్ కమలాకర్ రావు ఆత్మహత్య యత్నం చేయటం అందుకు ఆసుపత్రి సిబ్బంది కారణమని ఆయన చెప్పడంతో శనివారం విచారణ నిమిత్తం ఆమె హాస్పటల్‌కి వచ్చి విచారణ చేపట్టారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందిని విచారించి, హాజరు రిజిస్టర్ ను ఆమె పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 30 పడకల ఆసుపత్రికి 38 మంది సిబ్బంది ఉన్నారని,వారిలో 8 మంది వైద్యులు అని తెలిపారు.వీరంతా రోగులకు వైద్య సేవలు అందించాల్సింది పోయి రాజకీయాలు చేయటం చాలా బాధాకరమన్నారు. ఆసుపత్రి ఇన్చార్జ్ అంటే పదేపదే మీ అందరినీ పలకరించడం కాదని తనకు రికార్డు వరకు చాలా ఉంటుందని,ఇన్చార్జి పై ఒత్తిడి పెంచడం మంచి పద్ధతి కాదన్నారు.ప్రస్తుతం వైద్య రంగంలో నూతన విధానాలు అందుబాటులో ఉన్నప్పటికీ అందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్క సిబ్బంది తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా ఇవ్వాలని, మీరు రాసి ఇచ్చే అభిప్రాయాలను ఉన్నత అధికారులకు అందించడం జరుగుతుందన్నారు. సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకొని రోగులకు సేవలు అందించాలని ఆమె సూచించారు.

# కూటమి ప్రభుత్వంతోనే పల్లెల అభివృద్ధి : జగ్గారావు





**ఈపూరు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లోఆయన నాయకులు,అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపనలు చేశారు. ముప్పాళ్ళ, కొండాయ పాలెం, కొండ్రముట్ల, ఉప్పరపాలెం గ్రామాల్లో సిసి రోడ్లు,సైడ్ కాలువలు, మినీ గోకులాల నిర్మాణానికి 20 లక్షల రూపాయలతో నిర్మించే పలు అభివృద్ధి పనులకు జగ్గారావు,గ్రామ టిడిపి నాయకులు శంకుస్థాపనలు చేశారు.అనంతరం జగ్గారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించి గ్రామాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కూడా నిధులు లేకుండా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెల్లో కనీస సౌకర్యాలు మెరుగుపరిచేందుకు పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గ్రామ తీర్మానాలను పరిగణలోకి తీసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధితో పాటు, సౌకర్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతి సెక్రటరీ రత్నం, ముప్పాళ్ళ మాజీ సర్పంచ్‌లు మోదుగుల నరసింహారావు, విడపలపాటి హనుమయ్య, తెలుగు యువత నాయకులు బొల్లా సుబ్బారావు, గోపువారిపాలెం సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, గడిపూడి వేణు, కూరాకుల శ్రీనివాసరావు, దండే కోటేశ్వరరావు, పులుకూరి నాగార్జున, లింగాశివ, సూరేహనుమంతరావు, నరసయ్య, దేఖలబాలకృష్ణ, లక్ష్మీనారాయణ, ఒంగోలు నరసింహారావు, నాగేశ్వరరావు, దండే సురేష్, ఊట్ల పాపారావు, సూరే హనుమంతరావు, నరసయ్య, కోటయ్య, నాగరాజు, శివయ్య, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 23వరకు మానిటరింగ్ కమిటీ పర్యటన -పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో శనివారం నుండి 23వ తేది వరకు జాతీయ స్థాయి మానిటరింగి కమిటి జిల్లా పర్యటనకు సంబందిత అధికారలందరు అందుబాటులో ఉండి తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్. శంకరన్ విడియో కాన్ఫరెన్స్ హాలులో కేంద్ర పథకాల అమలుపై జాతీయ స్థాయి మానిటరింగి కమిటి ఫేజ్-1 , 2024-2025 కు సంబందించి పర్యటనపై ఆయా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న యం.జి.యన్.ఆర్.ఈ జి,యస్, సోషల్ అసిస్టెన్స్ ,హౌసింగ్ మరియు స్వమిత్వ వంటి అనేక పథకాల పై క్షేత్రస్థాయిలో అమలు తీరును పరిశీలించి కంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించిన అంశాలపై సానుకూల దృక్పధంతో ముందుకు వెళ్లాలని సంబందిత అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో పంచాయతి సెక్రటరీలు, ఆయా సిబ్బందికి సెలవులు మంజూరు చేయవద్దని అధికారులకు సూచించారు. జాతీయ స్థాయి టీము కారంపూడి, మాచర్ల, మాచవరం మరియు క్రోసూరు మండలాలలో పర్యటిస్తుందన్నారు. కమిటి పర్యటనపై ఆయా మండల ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర పథకాల అమలులో సమ్మిళితమైన శాఖలు వారి వారి శాఖలపై సమగ్ర నివేదికలు సంబందిత నమూనాలో అందచేయాలని సుంచించారు.

## వర్ల రామయ్యను కలిసిన విద్యార్థి సంఘాల నాయకులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు మొత్తం అమలు చేయాలనీ, అల చేసే వరకు వివిధ దశలలో వినతి పత్రాలు అందిస్తూ, నిరసనలు లు తెలియచేస్తూ ప్రభుత్వం చేత ఇచ్చినా హామీలు నిరవేరెవరకు విద్యార్థుల పక్షాన, పోరాడాలని,వారికి ఇచ్చిన హామీలు నెరవేరెవరకు వివిధ దశలలో ఉద్యమాలు చేయాలి అని నిర్ణయించినట్లు,రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షులు సంపెంగుల రవికుమార్ తెలిపారు. కౌన్సిల్ సమావేశం ముగిశాక తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి వారికి వినతి పత్రాలు అందించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో వున్న ఫీజ్ రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అలాగే జనవరి నుంచి పెండింగ్‌లో వున్న సంక్షేమ హాస్టల్‌లో మెస్ బిల్లులు విడుదల చేయాలని, హాస్టల్ లో కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తిరిగి అమలు చేయాలి అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యని, ఎమ్మెల్సీ షరీఫ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చిన రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షులు సంపెంగుల రవికుమార్ ,ప్రభుత్వ కళాశాల విద్యార్థులు. ప్రభుత్వం వచ్చి 4 నెలలు పైనే అయింది అని ఇప్పటినుంచి అయినా వాటి మీద దృష్టి సారించి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి మరొక్కసారి తీసుకువెళ్లాలి అని విన్నవించుకున్నారు, వారి సమస్యలు విన్న ఎమ్మెల్సీ షరీఫ్, వర్ల రామయ్య లు విద్యార్థుల సమస్యలను చంద్రబాబు, లోకేష్‌లకు తెలియజేసి, త్వరలో సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తాం అని విద్యార్థులకు హామీ ఇచ్చినట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

## జిల్లా జడ్జి సత్యశ్రీ ఆగ్రహం

**-హాస్టల్ పరిసరాలలో మద్యం బాటిళ్లు గుర్తింపు**

**-అపరిశుభ్రంగా ఉన్న హాస్టల్ పరిసరాలు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట రామిరెడ్డిపేటలోని ప్రభుత్వ బాలుర ఎస్సి హాస్టల్ ను శనివారం జిల్లా జడ్జి సత్యశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, మంచినీటి నాణ్యతపై జిల్లా జడ్జి సత్యశ్రీ ఆరా తీశారు. హాస్టల్ పరిసరాల్లో మద్యం బాటిళ్లు, సిగరెట్ ప్యాకెట్లను జిల్లా జడ్జి సత్యశ్రీ గుర్తించారు. అదేవిధంగా హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో నిర్వాహకు లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.





# మండలంలో "పల్లె పండుగ"తో 2 కోట్ల 41లక్షల పనులు : ఎంపీడీవో



**మాచవరం, మేజర్ న్యూస్ :** మండలంలో "పల్లె పండుగ" కార్యక్రమం ద్వారా రెండు కోట్ల 41లక్షల, పనులకు పంచాయతీ వారోత్సవాలలో పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో పి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మొర్జంపాడు, ఎస్పీ తండా, గ్రామాలలో "పల్లె పండుగ" కార్యక్రమం శనివారం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "పల్లె పండుగ" వారోత్సవాలలో భాగంగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో పి శ్రీనివాసరావు హాజరై పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మొర్జంపాడుకు సిసి రోడ్లు, డ్రెయిన్‌కు 30 లక్షలు, సింగరైపురం తండాకు 10 లక్షలు, రూపాయలు మంజూరైన అభివృద్ధి నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ఆయన ప్రారంభించారు. . మండలం లోని అన్ని గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో టిడిపి మండలం అధ్యక్షులు బడిగించల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావుతో ఇక గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. పల్లె పండు గలతో గ్రామాలలో సీ.సి. రోడ్లు, డ్రెయిన్‌కు మహర్దశ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుల్, గడిపూడి సైదయ్య, నూకల వెంకటేశ్వర్లు, కట్టబోయిన కోటయ్య, రాంబాబు, మాల్లవతు ప్రతాప్ నాయక్,శ్రీను నాయక్, పి.ఆర్. ఎ.ఈ. నాగేశ్వరావు, ఈ.ఓ.ఆర్డి. డి. వెంగళరావు, ఏ.పి.ఓ జే.వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన



## 862 మందికి ఉద్యోగాలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట యువత, నిరుద్యోగుల కోసం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని, 862మందికి ఉద్యోగాలు లభించాయని ప్రకటించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 2,427 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వారిలో 472 మంది నేరుగా ఎంపికయ్యారని, మరో 390 మందిని షార్ట్ లిస్ట్ చేశారన్నారు. మొత్తం మీద రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో దాదాపు 30 శాతం మంది ఎంపికయ్యారని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారాయన. చిలకలూరి పేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు, యువత నుంచి విశేష స్పందన లభించింది. టెక్ మహీంద్ర, టెలీపర్ఫామెన్స్, సదర్లాండ్, యాక్సిస్ ఎన్ఐటీ, టాటా స్ట్రైవ్, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్, టాటా ట్రెంట్ లిమిటెడ్, పేటీఎం, ఎస్‌డీపీ గ్లోబల్ సర్వీసెస్, టీమ్ లీజ్ సర్వీసెస్, హీరో (ఎంఎంఎస్), బజాజ్ అలియంజ్ లైఫ్ ఇనురన్స్, డైకిన్, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎంపవర్‌మెంట్ సర్వీసెస్, ఫోన్‌పే, అపోలో ఫార్మాసీస్ లిమిటెడ్, మెడ్‌ప్లస్, ముత్తూట్ గ్రూప్, ఎంఆర్ఎఫ్ టైర్స్ సహా మొత్తం 36 సంస్థలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్పాట్‌లోనే ఎంపికైన 472 మందికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి నియామక పత్రాలు అందజేశారు. మొత్తంగా ఉద్యోగ మేళాలో కొలువులు సాధించిన అందరికీ అభినందలు తెలిపారు. ఉద్యోగ మేళాలో ఎంపికకాని వారి కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద రుణ మేళాలు పెట్టి రూ.10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు 2 శాతం వడ్డీ, 30 శాతం రాయితీపై అందిస్తామన్నారు. పీఎంఈజీపీ కింద 12 పథకాలు ఉన్నాయని, నిరుద్యో గులు వాటిల్లో దేన్ని ఎంచుకున్నా సెక్యూరిటీ లేకుండా రూ.10 లక్షలు, సెక్యూరిటీతో రూ.40 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త పథకంలో భాగంగా ప్రతి నియోజక వర్గంలో పారిశ్రామిక పార్కు పెట్టమని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఆ పార్కుకు స్థానిక ఎమ్మెల్యేనే ఛైర్మన్‌గా ఉండాలని స్పష్టం చేశారన్నారు. పీఎంఈజీపీ కింద రుణాలు తీసుకుని ఈ పారిశ్రామిక పార్కుల్లో వ్యాపారాలు నడుపుకోవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణాల సాయంతో యువత పట్టుదలతో కష్టపడి ఎంచుకున్న రంగాల్లో రాణించాలని అన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సగభాగంగా భావించే మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, మహిళల సాధికారతకు సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ అన్నారు ఈరోజు గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మెప్మా డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్, సి ఓలు, సీఎంఎంల సమీక్షా సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగులు ఎవరైనా బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించటంలో కాని ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడంలో కాని అవినీతి చేసిన, కమిషన్లు అడిగిన అదే ఉద్యోగానికి ఆఖరి రోజు అని నిజాయితీగా పనిచేయాలని ఉద్యోగులను, రిసోర్స్ పర్సన్ హెచ్చరించారు పీఎం స్వానిది,పీఎం విశ్వకర్మ రుణాలను సరళంగా ఇవ్వాలని రకరకాల ఆంక్షలతొ లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టొద్దని బ్యాంకర్లను ఎమ్మెల్యే నసీర్ ఆదేశించారు. నియోజకవర్గంలో 4856 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని ఇందులో ఉన్న 48560 సభ్యులు ఉన్నారని వీరికి ప్రభుత్వ పథకాలు అందించడానికి 140 మంది మాత్రమే రిసోర్స్ పర్సన్స్ ఉన్నారని ఇది సంఖ్యను పెంచి 25 గ్రూపులకు ఒకరు చొప్పున ఆర్ పి లను క్రమబద్ధీకరించాలని అలాగే డిఫాల్ట్ అయిన గ్రూపులను తిరిగి ప్రేరేపించి పున ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని మెప్మా సిబ్బందిని ఆదేశించారు.

## అమరావతి పనులు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం : ప్రత్తిపాటి

### కమ్మవారిపాలెం, కనపర్రులో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** సంక్షేమం – అభివృద్ధి మేళవింపుగా ప్రజాపాలన అందిస్తామన్న కూటమి నినాదానికి నిదర్శనమే రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభంఅని అన్నారు. శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతోనే 5 సంతకాలతో సంక్షేమశకానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు 4 నెలల స్వల్ప వ్యవధి లనే ఇక్కడ అమరావతి, అక్కడ పోలవరం పనులు ఏకకాలంలో తిరిగి పట్టాలెక్కించడానికి చేస్తు న్న కృషిని ప్రతిఒక్కరు హర్షిస్తున్నారని అన్నారు. అమరావతిలోని తుళ్లూరు మండలం ఉద్దండ రాయునిపాలెం వద్ద అమరావతి నిర్మాణ పనులు పునప్రారంభిన సందర్భంగా రాజధాని ప్రాంత రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండగ– పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలెం, నాదెండ్ల మండలం కనపర్రులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. కమ్మవారి పాలెంలో రూ.7.5 లక్షలతో రహదారి, కనపర్రులో రూ.20 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికతో పనిచేస్తున్నా మన్నారు. గత ఐదేళ్లు అభివృద్ధి కనిపించలే దన్నారు. అమరావతి పనులు తిరిగి ప్రారంభించిన సందర్భంగానే మరో రెండు వారాల్లో పోలవరాన్ని తిరిగి పట్టాలెక్కి స్తామన్న ముఖ్యమంత్రి ప్రకటన రాష్ట్రం మొత్తానికి శుభవార్తగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రానికి జీవనాడిగా పోలవరం, ఆర్థికప్రగతికి ఊతంగా అమరావతి పూర్తి చేసిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు.

# కొండయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఐ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని దొండపాడు గ్రామంలో పిడుగు పడి మరణించిన పి.కొండయ్య కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి ,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము కోరారు. ఈనెల 19 శనివారం వినుకొండ మండలం దొండపాడు గ్రామంలో పి. కొండయ్య అనే 51 సంవత్సరాలు రైతు శుక్రవారం మధ్యాహ్నం గొర్లు వద్దకు పొలంకు వెళ్లగా ఉరుములు మెరుపులు వచ్చిన పిడుగు కొండయ్య పై పడి అక్కడికక్కడే రైతు మరణించడం జరిగిందని చుట్టుపక్కల రైతులు చూసి, కొండయ్య కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించడం జరిగిందనీ తెలిపారు. మరణించాడని తెలిసి ఆ కుటుంబం కన్నీరు మున్నేరుగా విలపిస్తున్న మృతుడి భార్య కుమార్తెలను చూసి కంటతడి ఆగలేదు. కొండయ్యకు భార్య ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉండగా, కొడుకు థర్డ్ ఇయర్ బిఎస్సి నర్సింగ్ చదువుతున్నాడని కొండయ్య సంపాదన మీదే ఆ కుటుంబం ఆధారపడి ఉందని, భార్యకు గత ఏడాది పాము కాటు బారినపడి ,ఆమెకి కాలు పనిచేయట్లేదని కొడుకు చదువు మధ్యలో ఉన్నదని ఆ గ్రామస్తులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము కి కొండయ్య కుటుంబ పరిస్థితి వివరించడం జరిగింది. రాము మాట్లాడుతూ ముందుగా రైతుకొండయ్యకు నివాళులర్పిస్తూ. కూటమి ప్రభుత్వం దయచేసి గత 5 ఏళ్లలో పల్నాడు జిల్లాలో అనేకమంది రైతులు పిడుగు పడి రైతులు మరణించడం జరిగిందని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేసి రైతులని ఆదుకోవాలని అలానే కొండయ్య కుటుంబానికి 10 లక్షలు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని అదేవిధంగా పల్నాడు జిల్లాలో పిడుగు బారిన పడి మరణించిన కుటుంబాలని గత ప్రభుత్వం పట్టించుకోలేదు కాబట్టి కూటమి ప్రభుత్వం ఆ కుటుంబాలను కూడా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము కూటమి ప్రభుత్వాన్ని రైతుల పక్షాన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన రైతులు కొప్పురపు మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అట్లతద్ది వేడుకలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలో అట్లతద్ది వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వివాహమైన వారికి పుట్టింట్లో తెల్లవారు ఝామునే పవిత్ర స్నానాలు చేసి మేనమామ పోతురాజుగా, ఐదుగురు పుణ్యస్త్రీలు ముత్తైదువలుగా ఉండి, తలా ఒక ముద్ద ఇచ్చి,సూర్యోదయానికి ముందే తిని పగలు ఉపవాసం ఉన్నారు. వ్రతంలో ఉన్నవారు పగలు ఉయ్యాల ఊగారు. సాయంత్రం పురోహితునితో వ్రతం ఆచరించి చంద్రోదయం అయ్యాక ఉపవాసం ముగించారు. ముద్దపప్పు మూడట్లు,అట్లతద్ది ఆరట్లు, ఇచ్చుకుంటినమ్మ వాయనం, పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ ముత్తైదువులకు అట్లు, అరిసెలు వాయన దానం చేశారు. అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి వ్రతం ముగించారు.అనాదిగా వస్తున్న అట్లతద్ది వ్రతం ఆచరించడం వల్ల పెళ్ళికాని కన్యలకు మంచి భర్త లభిస్తాడని, వివాహితులకు మంచి సంతానము,సిరి సంపదలు లభిస్తాయని పెద్దలు చెప్తారు. గ్రామాల్లో రావిచెట్లకు, తాడిచెట్లుకు పెద్దఎత్తున ఉయ్యాలలు వేస్తారు. మహిళలు, కన్యలు ఉయ్యాల ఊగుతారు. 75త్యాల్లూరులో గ్రామీణ ప్రాంత సాంప్రదాయాలను గౌరవించి కొనసాగించడం హర్షనీయమని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

## కాల్వలో పడి అయ్యప్ప గల్లంతు



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ మండలం గుత్తికొండ గ్రామం సమీపంలో మధ్యాహ్నం సద్ది సమయానికి స్నానం ఆచరించేందుకు కాల్వలోకి దిగిన అయ్యప్ప మాల ధారుడు గుదె, శ్రీనివాసరావు గల్లంతు. శ్రీనివాసరావు జూలకల్లు గ్రామం తన తోటి స్వాములతో కలిసి గుత్తికొండ బ్రిడ్జి వద్ద స్నానానికి దిగగా లోతు గమనించక పోవడంతో శ్రీనివాస రావు గల్లంతైనట్లు స్థానికుల సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టినట్లు రూరల్ యస్.ఐ మోహన్ తెలిపారు.

## వయోజనుల అక్షరాస్యత కోసం ఉల్లాస్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పల్నాడు జిల్లాలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు నిర్దేశించిన ఫలితాలు సాధించేలా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని జిల్లా డిఆర్ఓ కె.వినాయకం అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని డీఆర్వో ఛాంబర్లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ వినాయకం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా ఉల్లాస్–సమాజంలో అందరికీ జీవితకాల అభ్యసనం, అవగాహన అనే కార్యక్రమం ద్వారా సమాజంలో ఉన్న అక్షరాస్యులు కాని వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలి అనే ధ్యేయంతో ఈ నూతన పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎంపీడీవో అధ్యక్షతన సంబంధిత మండల శాఖల అధికారులతో రెండు రోజుల్లో మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోనూ అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలో ఆయాలు వాచ్మెన్, కుక్ లను సర్వే చేసి వారిలో నిరక్షరాస్యులయిన వారిని నిర్దేశిత లక్ష్యాల మేరకు ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. నిరక్షరాస్యులకు నవంబర్ రెండవ తేదీ నుంచి 2025 మార్చి 15వ తేదీ వరకు ప్రతిరోజు రెండు గంటలపాటు మొత్తం 200 గంటల బోధన నిర్వహించాలన్నారు. మూడు సంవత్సరాలు పాటు జరిగే ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా సమాజ హితం కోసం ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు ఉల్లాస్ కార్యక్రమంలో క్రియాశీల భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్ మోహన్ రావు మరియు జిల్లా వయోజన నోడల్ అధికారి దేవరకొండ కృష్ణ, ఏ.పి.ఓ లు, మధు సూదన్,మల్లిఖార్జున, సూపర్ వైజర్లు రవి గోవర్ధన్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 28న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ బహిరంగ వేలం



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పట్టణంలో మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించి ఉన్న రూమ్స్‌ను 28 అక్టోబర్ అనగా సోమవారం బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. ఈ వేలాన్ని కమిషనర్ గాని అతని చేత అనుమతి పొందిన అధికారి చేతగాని వేలం వేయుట జరుగుతుంది. వివరములు కొరకు మున్సిపాలిటీలోని రెవెన్యూ విభాగంలో సంప్రదించగలరని కోరారు.

## చదరంగం జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు ప్రధానం




**(గుంటూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్)** స్కూల్ గేమ్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో గుంటూరులోని చౌత్రా సెంటర్లో గవర్నమెంట్ గరల్స్ హైస్కూల్లో అండర్ 14 అండర్ 17 బాల బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీల బహుమతుల ప్రధానోత్సవం, ముగింపు సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమ్మద్ ఖాసిం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులను అభినందిచారు. చెస్ ఆడటం వల్ల మానసిక ఎదుగుదల, ఏకాగ్రత పెరుగుతుందని,రాష్ట్రంలో గుంటూరు జిల్లా యొక్క పేరు నిలబెట్టాలని విద్యార్థుల ను కోరారు. అనంతరం గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అండర్-17 బాయ్స్ అర్జున్ ఆదిత్య రవి, గుంటూరు పి ఎస్ వి యశ్వంత్ రాజ్ కుమార్ గుంటూరు ఏ చంద్ర మహేష్ మాచర్ల ఐ మోహిత్ వెంకట శ్రీ సాయి మాచర్ల ఆర్ భార్గవ్ శ్రీనివాస నాయక్ మాచర్ల తో పాటు అండర్-17 గర్ల్స్ ఏ సాయి దివ్య గుంటూరు ఎం నాగసరియా అమరావతి పి దివ్య కొలకలూరు షేక్ నజీరా ఆత్మకూరు ఎం మైథిలికల అమరావతికు బహుమతిలు ప్రదానం చేశారు. అండర్- 14 బాయ్స్ కె శాన్వి మౌజీ మాచర్ల ఏ హెచ్ సూర్యనారాయణ గుంటూరు బి ప్రజిత్ గుంటూరు ఆర్ లోకేష్ పిడుగురాళ్ల వై యాజ్ఞస్ గుంటూరుతో పాటు అండర్-14 గర్ల్స్ ఎం తేజ అనూష గుంటూరు సిహెచ్ మేరీ అక్షయ తెనాలి బి భావన మిరియాల సిహెచ్ లక్ష్మీ చేతన గుంటూరు ఎం మనస్వి, గుంటూరు బహుమతులను అందించారు.

## బడేపురంలో పట్టబద్రుల ఓటరు నమోదు కార్యక్రమం



**తాడికొండ మేజర్ న్యూస్:** నియోజక వర్గ కేంద్రమైన తాడికొండ శివారు బడే పురం గ్రామంలో గుంటూరు కృష్ణా జిల్లా పట్టబద్రుల ఓటు నమోదు కార్యక్రమం స్థానిక కూటమి నాయకులు ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఓటు నమోదు కొరకు గ్రాడ్యుయేట్స్ చదువుకొని ఉన్నవారికి వారి ఆధార్ కార్డు ఓటు కార్డు ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో పాటు ఒక పాస్పోర్ట్ ఫోటో కూడా తీసుకొని వచ్చి ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా కోరినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ పట్టబద్రులు బాధ్యతాయుతమైన విద్యావంతులు గా పౌరసమాజాన్ని స్ఫూర్తి దాయకం గా నడుచుకోవాలి అని అభిలాషించారు ఓటరు నమోదుకు ప్రతి పట్టబద్రుడు ముందుకు వచ్చి నమోదు చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాయి కాంతి కిరణ్ నీలాద్రి వెంకటేశ్వరరావు కాలిశెట్టి రాజీవ్ కాలిశెట్టి మోహన్రావు మన్నె వెంకటేశ్వర్లు పరిసపోగు లాజర్ మేకల మరియదాసు కొణతాల బుజ్జి కూటమి నేతలు పాల్గొన్నారు.

## వైకుంఠపురం సందర్శించిన, దేవాదాయ కమీషనర్



**తెనాలి మేజర్ న్యూస్:** పట్టణం లోని వైకుంఠపురం లో వేంచేసిన శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నకు, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీరామ సత్యన్నారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకీ దేవస్థానం అధికారులు, వేదపండితులు ఘనస్వాగతం పలికి శ్రీ స్వామి, అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవస్థానం నందు, భక్తులకు అందుతున్న సదుపాయాలు, అన్నప్రసాదాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వి.అనుపమ,దేవాదాయ ఉప కమీషనర్ కే.బీ.శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా సహాయ కమీషనర్ జి.మాధవి,దేవాదాయ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాసరావు, శారద,ఆయన వెంట వున్నారు. లో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కుంభం బాలాజీ,ధర్మకర్తల మండలి సభ్యులు కురగంటి సునీత, రవిశంకర్,దేవరకొండ వెంకట రమణ, శంకర్రావు, ఎక్సఫిసియో మెంబర్ ఆళహరి రవికుమార్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తురకపాలెం మల్లవరం, తోకవారిపాలెం, దాసుపాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ డబ్బురి సూర్యప్రకాశరావు, జిల్లా టిడిపి నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు లీలామల్లేశ్వరరావు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పొన్నెగంటి శివశంకర్, ఈ ఓ ఆర్ డి శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వంలో మంచి రోడ్లకు ముహూర్తం ఎప్పుడు?

- **కమిషనర్ ఆదేశించిన పని చేయని అధికారులు**
- **గత ప్రభుత్వం గద్దె దిగడానికి రోడ్లు కూడా ఒక కారణం**
- **మంచి రోడ్లు వేయాలని ప్రజల ఆకాంక్ష**










**గుంటూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్:** ఈనెల 5వ తారీఖున కమిషనర్ రోడ్లను సందర్శించి ప్యాచ్ వర్క్ ముందు తర్వాత ఫోటోలతో ఫైల్ మైంటైన్ చేయాలని అధికారులను సూచించగా ఇప్పటివరకు పనులు చేపట్టిన దాఖలాలు లేవు పలకలూరు రోడ్, జెకెసి కాలేజి రోడ్, పట్టాభిపురం, విద్యా నగర్, కెవిపి కాలనీ రోడ్, నల్లచెరువు రోడ్, జిటి రోడ్ బ్రాడిపేట 4, 14, 19 , తారకరామా నగర్ రెండో లైను, గుంటూరు సిటీలో ఎటువైపు చూసినా కూడా రోడ్ల వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది చినుకుపడితే శివారు కాలనీ రోడ్లు చెరువుల మారి నరకాన్ని తలపిస్తున్నాయంటున్నారు. గజానికో గొయ్యితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన గుంతల లోతు తెలియడంలేదు**

నాలుగైదు ఏళ్లుగా ఎలాంటి రహదారి నిర్మాణాలు చేపట్టలేదని, గుంతలు పడిన ప్రతిసారి కంకర, మట్టి పోసి సరిపెట్టడం మినహా శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఈ రహదారులు ఇలాగే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు తరచుగా కిందపడిపోతున్నారని, మహిళలు, వృద్ధులు, పిల్లలు గాయపడుతున్నారని గగ్గోలు పెడుతున్నారు. ఇక వర్షం పడితే ఇది రోడ్డో, చెరువో కనిపెట్టడం కష్టమని, అసలు తాము గుంటూరులోనే ఉన్నామా? అని సందేహించాల్సిందని వారు తెలిపారు. అసలు గుంతల లోతెంతో తెలియక అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వాపోయారు.

## వికలాంగులకు వీల్ చైర్స్ అందించిన, రోటరీ క్లబ్



**తెనాలి మేజర్ న్యూస్:** రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం, అధికార పర్యటనకు విచ్చేసిన రోటరీ ఇంటర్నేషనల్ డిస్టిక్ 3150 గవర్నర్ రొటేరియన్ కాట్రగడ్డ శరత్ చౌదరి, విచ్చేసిన సందర్భంగా, హైదరాబాద్ జూబ్లీహిల్స్ క్లబ్ తెనాలి రోటరీ క్లబ్ ఉమ్మడి గా తెనాలి రావి సాంబయ్య మున్సిపల్ హై స్కూల్ నందు డైనింగ్ హాల్ మరియు సైకిల్ షెడ్డు కు శంకుస్థాపన చేయటం జరిగింది, ఆ కార్యక్రమం తో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లకు మరియు వికలాంగులకు25 వీల్ చైర్స్ పంపిణీ చేయడం జరిగింది, గ్యాస్ తో చేసే 3 ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేయడం జరిగింది, తదుపరి గౌతమ్ హెూటల్ లో జరిగే క్లబ్ కార్యక్రమాలు రోటరీ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ సోమవారపు వెంకట శివరాం ప్రసాద్, ఫాస్ట్ గవర్నర్ అన్ని రతన్ ప్రభాకర్, డిప్యూటీ గవర్నర్ పాటిబండ్ల శివరంజని, అసిస్టెంట్ గవర్నర్ మలినేని పెరుమాళ్ళు, జూబ్లీహిల్స్ అధ్యక్షులు వి చిన్నకోటిరెడ్డి, కార్యదర్శి దేవయజనం, మురళీకృష్ణ, కోశాధికారి రమేష్ కుమార్ జైన్, జోనల్ ఎంట్ర క్లబ్ రిలేషన్స్ చైర్మన్ఈదర వెంకట పూర్ణ చంద్, గుప్తా వెంకటరత్నం, కనిగిరి మురళీకృష్ణ దూళిపాల్ల రవీంద్రనాథ్ చేతన్ రాజ్ కొఠారి, జీవి నారాయణ, ఆలపాటి వెంకటరామయ్య, కిరణ్, మల్లాది అర్జున్, కె వి సుబ్బారావు, కొల్లి రాజేంద్రప్రసాద్, గుమ్మడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

## మానవ హక్కులకు భంగం కలిగితే కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం ప్రజలకు ప్రాథమిక హక్కులు కల్పించిందని,ఆ హక్కులకు భంగం కలిగినపుడు సంబంధ శాఖకు ఫిర్యాదు చేసినా పట్టించుకొకపోతే జాతీయ మానవ హక్కుల కమిషన్ కు దరఖాస్తు అందించవచ్చని లేదా ఫిర్యాదును ఆన్లైన్ లో పంపించవచ్చని జాతీయ మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ చైర్ పర్సన్ విజయ భారతి సయాని తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో మానవ హక్కులపై అవగాహన , భారతీయ సంస్కృతి %-% కళలు %-% అధ్యయనం అంశాలపై నిర్వహించిన సదస్సులో జాతీయ మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ చైర్ పర్సన్ విజయ భారతి సయాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాక్టింగ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వ్యక్తి హక్కులకు భంగం కలిగినపుడు ప్రసార మాధ్యమాల ద్వారా విషయం తెలిసినపుడు మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు స్వీకరిస్తుందని తెలిపారు. తాడేపల్లిలో ఎస్సీ హాస్టల్ ను పరిశీలించడం జరిగిందని, ఇప్పటి వరకు 14 హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి పిల్లలతో మాట్లాడం జరిగిందని తెలియజేశారు. మానవ హక్కుల కమిషన్ గురించి వివరిస్తూ 1992-93 సంవత్సరంలో కమిషన్ కు 493 ఫిర్యాదులు అందాయని , 2023-24 సెప్టెంబర్ వరకు 68,223 అర్జీలు వచ్చాయని, 68 వేల కేసులు డిస్పోజ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మట్టి కళాకృతులకు సంబంధించి న ప్రదర్శనను ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం ప్రాచీన కళలను ప్రోత్సాహిస్తున్న నరసరావుపేటకు చెందిన దుర్గారావు తోలుబొమ్మలాట బృందాన్ని , కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన కనక ప్రసాద్ చెక్క భజన బృందాన్ని సత్కరించి పారితోషికం అందించడం జరిగింది. కార్యక్రమంలో జూపూడి రంగరాజు , డా. కె.వి.జి.ఎస్.మూర్తి , హిందూ ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ శివరమకృష్ణమూర్తి , కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత లేని వైద్య మిత్రాలు

### 17 ఏళ్లుగా ఎదుగూ బొదుగు లేని జీతాలు

### పట్టించుకోని గత పాలకులు రోడ్డున పడుతున్న జీవితాలు




**గుంటూరు, మెడికల్ మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ వైద్య మిత్ర లో పదిహేడేళ్లు గా పనిచేస్తున్న సిబ్బంది జీవితాలు దినదిన గండంగా మారాయి. ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడే వృత్తిలో ఉంటూ కూడా దయనీయమైన జీవితాలు గడుపుతున్నారు. పాలకులు మారుతున్నారు. ఇస్తున్న వినతులు బుట్ట దాఖలు అవుతున్నాయి. అరా, కొర వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. గట్టిగా మాట్లాడితే అసలు ఉద్యోగమే ఉండదు. కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. మారుతున్న కాలంతో పాటు తమ వేతనాల్లో వృద్ధి కనిపించడం లేదు. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, ఇతర ఆరోగ్య సమస్యల తో సతమతం అవుతున్నారు. దీని కారణంగా అప్పుల పాలై జీవితాలు చితికి పోతున్నాయి. ప్రజల ప్రాణాలు కాపాడే సమయంలో అందరి కంటే ముందు ఉండేది వారే. అలాంటిది వారి ప్రాణాలకు ఆపద వస్తె కాపాడే దిక్కులేని హృదయ విదారక దుస్థితి నెలకొంది. అయినా వారు కోరుతున్నది కూడా గొంతెమ్మ కోరికలు కావు. వారి జీవన మనుగడ కోసం కనీస వేతనాలు కోరుకుంటున్నారు. అది కూడా శ్రమకు తగ్గ ప్రతిఫలం మాత్రమే కోరుకుం టున్నారు. అది కూడా భారమై, నేరమై పోతోంది. సమస్యలు పరిష్కరింకపోతే సమ్మె ఎన్టీఆర్ వైద్య మిత్ర నాయకుల 17 ఏళ్లుగా వైద్యమిత్రలో సేవలు అందిస్తున్నాం. జగన్ రెడ్డి తమ సమస్యలు పరిష్కరిస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత పట్టించుకోలేదు. మాట ఇచ్చి మడమ తిప్పారు. మాకు అన్యాయం చేశారు. అనుభవం ఉన్నా తమ ఉద్యోగ స్థాయి(క్యాడర్) పెరగలేదు. అందువల్లే వేతనాలు పెరగడం లేదు. మమ్మల్ని ఔట్ సోర్స్ నుంచి కాంటాక్ట్ ఉద్యోగులుగా మార్చితే మేలు చేసినట్లు అవుతుంది. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. మా ఉద్యోగాల్లో ప్రమోషన్స్ కల్పించాలి. ఉద్యోగ విరమణ నాడు రూ. 10 లక్షలు ఇవ్వాలి. పేరుకే ప్రభుత్వ ఉద్యోగం. కూలి వాడికంటే దయనీయంగా జీవిస్తున్నాం. మాకు అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి. లేని పక్షంలో సమ్మె చేయాలని నిర్ణయించు కున్నాం. అవసరాన్ని బట్టి ఉధృతం చేస్తాం. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల అధ్యక్షులు తెలియజేశారు.